RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
MAHI NEWS
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 335, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- శుక్రవారం - 13 - మార్చి - 2026
published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను
మహి న్యూస్
ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కలిగి అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగే ఉన్న వారికి, వార్తలు ఫైవ్ చేయగలిగే ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
-:సంప్రదించండి:-
9059585898

# నా ధైర్యం మీరే .. నా బలం మీరే

★నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు. భుజాలపై మోస్తున్నారు

★కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు

★నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ

★ప్రయాణం మాత్రమే కాదు ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మిగతా.. 2లో




## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న

చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ

మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ

వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

అమరావతి: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు మిగతా.. 2లో

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

● ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం




● 16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ

2లో

## పర్యాటకానికి పారిశ్రామిక హోదా..

# అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నిర్ణయం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్లు ప్రకటన




అభివృద్ధికి అటవీ శాఖ సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి

హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటుకు యోచన

5 ఎకరాల వరకు భూకేటాయింపు అధికారం కలెక్టర్లకు

అమరావతి: జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనలో అడ్డంకులను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మిగతా.. 2లో

## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే మిగతా.. 2లో

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు



2లో

ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి

## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

ముందు వరుసలో సీవీ ఆనంద్



2లో

» ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి

» ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసిన యూపీఎస్సీ

ఉన్నత స్థాయి కమిటీ

» జాబితాలో సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం



2లో

» కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోంది

» ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోంది

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా.. 2లో


# నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే

చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

★ఐలైన్ స్టూడియోను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, రానా

★హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే అన్న సీఎం

★నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ




హైదరాబాద్: ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా ఉన్న నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చేసింది. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. నెట్ ఫ్లిక్స్ వచ్చింది అంటే హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు వచ్చినట్టే అని సీఎం అన్నారు. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నట్లు తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి మిగతా.. 2లో




2లో

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

» కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

» పెట్టుబడుల ఆకర్షణకు కలెక్టర్లకు సీఎం చంద్రబాబు 3సీ ఫార్ములా

» స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకులు ఇస్తామని ప్రకటన

# 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

❖తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉంది

❖గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి

❖గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు



హైదరబాద్: గ్యాస్ కొరత కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, మిగతా.. 2లో

# వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

➤రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష

➤వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం

➤వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన

➤108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి




అమరావతి: ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, మిగతా.. 2లో

# పర్యాటకరంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష



అమరావతి : రెండో రోజు కొనసాగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో పర్యాటక రంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... అమరావతిలో క్రియేటివ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారని, ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలని సూచించారు. ఎంతో చరిత్ర ఉన్న పురాతన కట్టడాలు చాలా ఉన్నాయని, వాటిని ఎంకరేజ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలని, వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలని సూచించారు. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలని, యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుందన్నారు. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలని తెలిపారు. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందని అన్నారు. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని, టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలని వివరించారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని తెలిపారు. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు అని పేర్కొన్నారు. పర్యాటకంలో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించామని తెలిపారు. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తామని, రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సిఎం పేర్కొన్నారు.

# 'మోడీజి-ఎల్‌పిజి' .. ప్రతిపక్షాల నిరసన



న్యూఢిల్లీ : 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్ (పేరు- నరేంద్రమోడీ, పని- లంగిపోవడం)', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంకగాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురవుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు.

# అమెరికా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై 'సెక్షన్ 301'



వాషింగ్టన్ : భారత్, చైనా, బంగ్లాదేశ్ సహా 16 కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ యంత్రాంగం వాణిజ్య చట్టం 1974లోని 'సెక్షన్ 301'ను ప్రయోగించేందుకు సిద్ధమైంది. టారిఫ్‌లు చట్టవిరుద్ధమని గతనెల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆయా దేశాలపై టారిఫ్‌ల ఒత్తిడిని పునరద్ధరించేందుకు చట్టవిరుద్ధమైన వాణిజ్య విధానాల దర్యాప్తులను ప్రారంభించింది. సెక్షన్ 301 వాణిజ్యభాగస్వామ్యులపై సుంకాలు లేదా ఇతర ప్రతీకార చర్యలను చేపట్టే అధికారం యుఎస్ వాణిజ్య ప్రతినిధికి ఇస్తుంది. ఇతర దేశాలు అనుసరిస్తున్న చట్టవిరుద్ధమైన వాణిజ్య విధానాలను సవాలు చేయడమే ఈ సెక్షన్ 301 లక్ష్యం. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా లేదా అనేదానిపై ఈ సెక్షన్ కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు కలిగిస్తుంది. అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ అనంతరం తమకు నష్టం కలిగిస్తున్నాయంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆయా దేశాలపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. రానున్న ఏప్రిల్, మే నెలల్లో యూరోపియన్ యూనియన్, భారతదేశం, జపాన్,దక్షిణ కొరియా మరియు మెక్సికోలపై కొత్త సుంకాలను విధించే అవకాశం ఉందని అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ పేర్కొన్నారు. అదనపు సామర్థ్య దర్యాప్తుకు లోబడి ఉన్న ఇతర వాణిజ్య భాగస్వామ్యులలో తైవాన్, వియత్నాం, థాయిలాండ్, మలేషియా, కంబోడియా, సింగపూర్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, స్విట్జర్లాండ్ మరియు నార్వేలు ఉన్నాయి. అయితే ఈ వాణిజ్య దర్యాప్తు కింద అమెరికా రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశం కెనడా పేరును సూచించలేదు. ఈ దర్యాప్తులు తయారీ రంగాల్లో నిర్మాణాత్మక అదనపు సామర్థ్యం మరియు ఉత్పత్తి ఆధారాలు ఉన్న ఆర్థిక వ్యవస్థలపై దృష్టిసారిస్తాయని బుధవారం గ్రీర్ కాన్ఫరెన్స్ కాల్‌లో మీడియాకు వెల్లడించారు. బలవంతపు శ్రమతో ఉత్పత్తి చేయబడిన వస్తువుల దిగుమతులను నిషేధించడానికి సెక్షన్ 301 కింద మరో దర్యాప్తును ప్రారంభించనున్నట్లు గ్రీర్ తెలిపారు. ఈ దర్యాప్తు 60కంటే ఎక్కువ దేశాలకు వర్తిస్తుందని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బైడన్ సంతకం చేసిన ఉయ్ఘుర్ ఫోర్స్ లేబర్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద చైనా నుండి సోలార్ ప్యానెల్ దిగుమతులు మరియు ఇతర వస్తువులపై అమెరికా కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ సెక్షన్ కింద ఈ చర్యలను ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉంది.

# కుదేలవుతున్న శ్రీలంక తేయాకు పరిశ్రమ

కొలంబొ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో శ్రీలంక తేయాకు పరిశ్రమ కుదేలవుతోందని అధికారులు గురువారం తెలిపారు. వారానికి 10మిలియన్ల డాలర్ల నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వ్యాపారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తేయాకు సరఫరా కోసం ఆర్డర్లు ఉన్నాయని, అయితే యుద్ధం, ఇతర సమస్యలతో సరఫరా చేయలేకపోతున్నామని అన్నారు. శ్రీలంక టీ ఎగుమతుల్లో పశ్చిమాసియా దేశాలు సుమారు 52శాతం వాటా కలిగి ఉన్నాయి. 2025 గణాంకాల ప్రకారం.. సుమారు 125 మిలియన్ కిలోల టీపొడి పశ్చిమాసియా దేశాలకు ఎగుమతైంది. దీని విలువ 750మిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఇరాన్, ఇరాక్, లిబియా, టర్కీ, సౌదీ అరేబియా, సిరియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లు టీని ప్రధానంగా దిగుమతి చేసుకుంటాయని ఆ ప్రకటన తెలిపింది. లిబియా, టర్కీలకు ఆఫ్రికా ద్వారా తేయాకు పొడిని సరఫరా చేయవచ్చని, అయితే రవాణాఖర్చులు భారంగా మారనున్నాయని తెలిపారు.

# 'వేడి'.. ప్రాణాలపై దాడి

## ప్రపంచవ్యాప్తంగా ఏటా 5,46,000 మందిని బలిగొంటున్న అత్యధిక వేడి

## ప్రతి నలుగురు భారతీయుల్లోముగ్గురికి ముప్పు

## దేశంలో 151 జిల్లాలకు అధిక ముప్పు, 266 జిల్లాలకు అత్యధిక ముప్పు



మూడు అత్యధిక ఉష్ణ సంవత్సరాలుగా 2023, 2024, 2025 రికార్డు సృష్టించినట్లు అంతర్జాతీయ వాతావరణ సంస్థ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుత లానినా వాతావరణ పరిస్థితులు చూస్తుంటే 2026 కూడా ఈ వరుసలో చేరేలా ఉంది. ప్రపంచ సగటుతో పోల్చితే ఆసియా ఖండంలో వేడి రెట్టింపవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ మన దేశంలో అధిక వేడి ముప్పు స్థితిగతులు ఎలా ఉన్నాయి? అధ్యయనాలేం చెప్తున్నాయి? ప్రభుత్వాలేం చేస్తున్నాయి?

### విపత్తు అంటే?

భారతీయ వాతావరణ శాఖ నిబంధనల ప్రకారం పగటి ఉష్ణోగ్రత మైదాన ప్రాంతాల్లో 40 డిగ్రీల సెల్సియస్, కోస్తా తీర ప్రాంతాల్లో 37 డిగ్రీలు, కొండ ప్రాంతాల్లో 30 డిగ్రీలు దాటితే వడగాడ్పు (హీట్‌వేవ్) పరిస్థితులు ఏర్పడినట్లు భావిస్తారు. ఈ స్థాయి కన్నా 4.5--6.4 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రత పెరిగితే వడగాడ్పు రోజుగా, 6.4 డిగ్రీల కన్నా పెరిగితే తీవ్ర వడగాడ్పుల రోజుగా ప్రకటిస్తారు.

### ఎవరికి ఎక్కువ ముప్పు?

ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు వీధుల్లో తిరుగుతూ కూరగాయలు, పండ్లు, వస్తువులు అమ్ముకునే చిరువ్యాపారులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు ఎండ దెబ్బ ముప్పు మరీ ఎక్కువ. ఇతర వయస్న?కల కంటే వృద్ధులు, పిల్లలకు ముప్పు ఎక్కువ. 20 డిగ్రీల సెల్సియస్‌కు మించి పెరిగే ఎండ వల్ల ప్రతి డిగ్రీకి 2--3 శాతం మేరకు పని సామర్థ్యం తగ్గిపోతోంది.

### 57 శాతం జిల్లాలకు అధిక వేడి ముప్పు

కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) సంస్థ అధ్యయనం ప్రకారం దేశంలోని సగానికి పైగా (57%) జిల్లాల్లో అధిక స్థాయి నుంచి అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 734 జిల్లాలకు గాను 151 జిల్లాలు అధిక వేడి ముప్పును, 266 జిల్లాలు అత్యధిక వేడి ముప్పును ఎదుర్కొంటున్నాయి. ప్రతి నలుగురు భారతీయుల్లో ముగ్గురు ఈ జిల్లాల్లోనే జీవిస్తున్నారు. గత 40 ఏళ్లలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పగళ్ల కంటే రాత్రులే ఎక్కువగా ఉన్నాయని ఈ అధ్యయనం తెలిపింది.

### ఏసీలు, కూలర్ల వాడుక ఎంత?

మండే ఎండలను తట్టుకునేందుకు గదుల్లో కూలింగ్ సదుపాయం కల్పించుకోవటం ప్రజలకు నిత్యావసరంగా మారుతోంది. నేషనల్ శాంపిల్ సర్వే (2024) గణాంకాల ప్రకారం దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో 24 శాతం కుటుంబాలు, నగరాలు/పట్టణాల్లో 42 శాతం కుటుంబాలు మాత్రమే ఎయిర్ కండిషనర్లు లేదా కూలర్లను ఉపయోగిస్తున్నాయి. రిఫ్రిజిరేటర్లను మాత్రం 33 శాతం గ్రామీణ కుటుంబాలు, 68 శాతం నగర/పట్టణ కుటుంబాలు వాడుతున్నాయి.

### ఏటా5.46 లక్షల మంది మృతి

ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ అధ్యయనం ప్రకారం ఆరుబయట పనులు చేసే 160 కోట్ల మందికి అధిక వేడి ముప్పుఎక్కువగా ఉంది. కూలింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న భారత్ సహా 77 దేశాల్లోని 100 కోట్ల మందికి ఈ ముప్పు మరీ ఎక్కువగా ఉంది. ఎక్స్‌ట్రీమ్ హీట్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా 5,46,000 మంది చనిపోతున్నారని 'సస్టెయినబుల్ ఎనర్జీ ఫర్ ఆల్'సంస్థ నివేదిక చెబుతోంది.

### 2024లో మేల్కొన్న ప్రభుత్వం

అధిక వేడి ముప్పు గత మూడేళ్లలో ఉధృతం కావటంతో అధిక వేడిని తట్టుకునే ప్రత్యేక ప్రణాళికలతో పాలకులు సంసిద్ధతను పెంచుకోవటం తప్పనిసరైంది. అధిక వేడిని ఒక విపత్తుగా పరిగణిస్తూ 2024లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. వడగాడ్పుల బాధితుల కోసం విపత్తు సహాయక నిధులను ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు దీంతో అవకాశం ఏర్పడింది. అనేక రాష్ట్రాలు నగర, జిల్లా, స్థానిక స్థాయిలో హీట్ యాక్షన్ ప్లాన్లను రూపొందించుకోవటం ప్రారంభించాయి. ఫలితంగా కొన్ని చోట్ల అధిక వేడిని తట్టుకునే ఉపాయాలను ప్రభుత్వ స్థాయిలో అమలు చేయడం మొదలైంది.

# అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి

## 15 మంది సిబ్బంది సస్పెన్షన్ ...

అన్నమయ్య జిల్లా మహి న్యూస్ మార్చి 12: క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం (ఖూూ)లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ గారు ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

### రూ. 37 లక్షల నిధుల మళ్లింపు

అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.

### అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతం

తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు:

ఏ 1 జయ కుమార్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ (ప్రధాన నిందితుడు)
ఏ 2 సురేష్ బాబు సీనియర్ అసిస్టెంట్
ఏ 3 హరిబాబు హెడ్ కానిస్టేబుల్




ఏ 4 రాజేష్ బాబు హెడ్ కానిస్టేబుల్
ఏ 5 శ్రీరాములు కానిస్టేబుల్
ఏ 6 రాఘవేంద్ర కానిస్టేబుల్
ఏ 7 నాగరాజ రెడ్డి కానిస్టేబుల్
ఏ 8 మస్తాన్ ప్రసాద్ కానిస్టేబుల్
ఏ 9 మోహన్ కుమార్ కానిస్టేబుల్
ఏ 10 కె. రమేష్ కుమార్ కానిస్టేబుల్
ఏ 11 సి. జయచంద్ర కానిస్టేబుల్
ఏ 12 సి. విజయ్ కుమార్ కానిస్టేబుల్
ఏ 13 ఆర్. సుబ్బయ్య కానిస్టేబుల్
ఏ 14 కె. వెంకట సిద్ధులు కానిస్టేబుల్
ఏ 15 వి. శ్రీనివాసులు కానిస్టేబుల్

సొంత శాఖలోనే అవినీతికి పాల్పడి, 15 మంది జీవితాలతో ఆడుకున్న జయ కుమార్ రెడ్డి చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది.

# విద్యకు విశ్వ 'భారతం'

## దక్షిణాసియా దేశాల నుంచి సగం మంది రాక

## కలిసి వస్తున్న తక్కువ వ్యయం, నాణ్యమైన విద్య


స్పెషల్ డెస్క్: మన దేశంలో విద్యనభ్యసించే విదేశీ విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దక్షిణాసియా నుంచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు భారత్‌కు వస్తున్నారు. ఆఫ్రికా దేశాల నుంచి కూడా డిమాండ్ క్రమంగా పుంజుకుంటోంది. స్టడీ ఇన్ ఇండియా కార్యక్రమం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 వంటి విధాన సంస్కరణలే ఈ వృద్ధికి దోహదం చేస్తున్నాయి. అయితే మౌలిక సదుపాయాలు, గుర్తింపు, ఉపాధి అవకాశాలతో ముడిపడిన సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయి. 2025లో వివిధ దేశాలకు చెందిన 58,000 మంది విద్యార్థులు భారత్‌లో చదువుతున్నట్టు అంచనా. మన దేశంలోని విద్యా సంస్థల్లో చేరే ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సంఖ్య 2030 వరకు ఏటా సుమారు 8% పెరుగుతుందని అంతర్జాతీయంగా ఉన్నత విద్య సమాచారం, ర్యాంకింగ్స్‌ను అందించే లండన్‌కు చెందిన క్యూఎస్ తన 'క్యూఎస్ గ్లోబల్ స్టూడెంట్ ఫ్లోస్: ఇండియా 2026'నివేదికలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా గమ్యస్థానాలలో ఒకటిగా భారత్ నిలుస్తుందని వెల్లడించింది.

### భారత్‌కు కొత్త అవకాశాలు..

పదేళ్లలో భారత్‌కు వచ్చే అంతర్జాతీయ వి ద్యార్థుల సంఖ్య పెరగడానికి దేశీయంగా ప్ర భుత్వ విధాన సంస్కరణలు, దక్షిణాసియా --ఆఫ్రికా నుంచి పెరుగుతున్న డిమాండ్, సంప్రదాయ విదేశీ విద్యా గమ్యస్థానాలలో విపరీతంగా పెరుగుతున్న ఖర్చులు ప్రధాన కారణం. భారత్‌ను గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 2047 నాటికి 5 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం తెలిసిందే. అయితే ప్రపంచవ్యాప్తంగా నాణ్యమై న విద్య కోసం అధికం అవుతున్న డిమాండ్ భారత్‌కు కొత్త అవకాశాలను కలి?పస్తోంది.

### వీసా నిబంధనలతో..

ఆంగ్లం మాట్లాడే విద్యా గమ్యస్థానాలైన అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇటీవల వీసా నిబంధనలను కఠినతరం చేయడం, అక్కడ ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు విపరీతంగా పెరగడం వల్ల ప్రపంచ విద్యా రంగంలో మార్పులు వస్తున్నాయి. దీంతో




చాలా మంది విద్యా ర్థులు తక్కువ ఖర్చుతో కూడిన, సులభంగా ప్రవేశం లభించే విద్యా కేంద్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. భారత్‌లో విద్యా వ్యయం తక్కువగా ఉండడం, విస్తరిస్తున్న ఉన్నత విద్యా వ్యవస్థ విదేశీ విద్యార్థులకు ప్రధాన ఆకర్షణలుగా మారుతున్నాయి.

### ఆఫ్రికా దేశాల నుంచి..

పెరుగుతున్న ఆదరణ: దక్షిణాసియా తర్వాత ఆఫ్రికా దేశాల నుంచి ప్రధానంగా సబ్--సహారన్ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

వృద్ధి రేటు: విద్యార్థుల రాక ఏటా 6% వృద్ధి చెందుతుందని అంచనా. ఈ దేశాల్లో యువత ఎక్కువ. ఉన్నత విద్యకు పరిమితమైన అవకాశాలు.

జింబాబ్వే: అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్. 2024లో భారత్‌కు విద్యార్థులను పంపిన దేశాల్లో 7వ స్థానం. 2030 నాటికి 6వ స్థానానికి చేరుకుంటుందని అంచనా.

### మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా..

స్థిరమైన సహకారం: ఈప్రాంతం నుంచి విద్యార్థుల రాక స్థిరంగా కొనసాగుతోంది.

యూఏఈ: 2030 నాటికి భారత్‌లోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థులలో 5% వరకు ఉండే అవకాశం.

### ఆకర్షణీయమైన అంశాలు..

భౌగోళిక సామీప్యత: పొరుగు దేశాలకు దగ్గరగా ఉండటం వల్ల ప్రయా ణ సౌలభ్యం మెరుగ్గా ఉండటం.

సాంస్కృతిక సారూప్యత: ఆహారం, జీవనశైలి, భాషాపరంగా ఉన్న దగ్గరి సంబంధాలు విద్యార్థులకు సౌకర్యవంతంగా అనిపించడం.

తక్కువ ఖర్చు: ఇతర దేశాలతో పోలిస్తే విద్యా, జీవన వ్యయాలు చాలా తక్కువగా ఉండటం.

ప్రధాన సమస్య: భారతీయ విద్యా సంస్థల విషయంలో కంపెనీల దృష్టిలో గుర్తింపు, విద్యాపరమైన గుర్తింపు మధ్య పెద్ద వ్యత్యాసం.

మెరుగుపడిన ఎంప్లాయర్ ర్యాంకింగ్: గత దశాబ్దంలో భారతీయ గ్రాడ్యుయేట్లపై కంపెనీలకు ఉన్న నమ్మకం, గుర్తింపు గణనీయంగా పెరిగింది.

స్థిరంగా ఉన్న అకడమిక్ సూచీలు: విద్యా నాణ్యత, పరిశోధనలు, అంతర్జాతీయ విద్యా ప్రమాణాల పరంగా ఉండే గుర్తింపులో మాత్రం పెద్దగా మార్పు లేదు.

భారత్‌లో చదువుతున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థులలో దక్షిణాసియా దేశాలు దాదాపు సగానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా నేపాల్, బంగ్లాదేశ్ నుంచి వచ్చే విద్యార్థులు మొత్తం ప్రవేశాలలో 30% కంటే ఎక్కువ. రాబోయే కాలంలో కూడా ఈ ప్రాంతం నుంచి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా నేపాల్ కొనసాగుతుందని అంచనా.

| దేశం | ప్రధాన పోకడలు | వృద్ధి అంచనాలు |
| --- | --- | --- |
| నేపాల్ | అంతర్జాతీయ విద్యార్థులలో అత్యధికులు ఇక్కడివారే | ఏటా సుమారు 11% వృద్ధి అంచనా |
| బంగ్లాదేశ్ | విదేశీ విద్యార్థులలో ప్రధాన వనరు | నిరంతర బలమైన వృద్ధి |
| అఫ్గానిస్తాన్ | ఒకప్పుడు భారత్‌కు విద్యార్థులను పంపే దేశాల్లో అత్యంత ముఖ్యమైన వనరు | వీసా నిబంధనలతో వృద్ధి 1% లోపే నమోదు |
| దక్షిణాసియా | ఇతర దేశాల విద్యార్థులలో దాదాపు సగం మంది ఈ ప్రాంతం వారే | విద్యార్థుల రాక స్థిరంగా కొనసాగుతోంది |

# వంటింటి వార్‌కు 'చెక్'..

## గ్యాస్ లేకుండానే సులభంగా వంటలు
## సహజ పదార్థాలతో నోరూరించే రుచులు
## అతివలకు తప్పనున్న వంటింటి శ్రమ



స్పెషల్ డెస్క్: ప్రతి ఇంటా ఇప్పుడు ఒకటే చర్చ. వంటింట్లో గ్యాస్ అయిపోతే? సిలిండర్ సమయానికి రాకపోతే? ప్రత్యామ్నాయం ఏంటి? వంటలు ఎలా? ఇదంతా ఎందుకంటే యూఎస్--ఇరాన్ యుద్ధం ప్రభావం ఇప్పుడు మన వంటింటి వరకూ వచ్చింది. ఎక్కడో జరుగుతున్న యుద్ధమే కావొచ్చు. కానీ ఆ వార్ కాస్తా ఎల్పీజీ సరఫరాను దెబ్బతీయడంతో ప్రతి ఇంటి సమస్యగా మారింది. ఈ సమస్య రోజురోజుకూ ముదురుతోంది. ఎన్ని రోజులు ఇది కొనసాగుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వంట గ్యాస్‌కు, వంటలకూ ప్రత్యామ్నాయాలు వెతుక్కోవడం తక్షణ పరిష్కారం. గ్యాస్ లేదంటే ముందుగా గుర్తొచ్చేది ఎలక్ట్రిక్ స్టవ్ (ఇండక్షన్ కుక్‌టాప్స్), ఎలక్ట్రిక్ కుక్కర్, సోలార్ కుక్కర్, ఇతర అప్లయెన్సెస్. ఇవి మార్కెట్లో విరివిగా దొరుకుతున్నా అందరికీ కొనే స్తోమత ఉండకపోవచ్చు. పల్లెల్లో కట్టెలు, బొగ్గు వంటివి ఇంధనంగా వాడుతున్నారు. పట్టణాల్లో వీటిని వాడటం సాధ్యం కాదు. ఉపకరణాలను కొనలేనివారు, సహజ ఇంధనాలను వాడలేనివారు, ఇంకా చెప్పాలంటే అందరూ.. ఇవేవీ అవసరం లేకుండానే సహజ పదార్థాలతో వంటలు ఎలా చేసుకోవచ్చో తెలుసుకుందామా..

### వంటింటి శ్రమను తగ్గించేలా..

స్టవ్‌తో పనిలేకుండా సహజ ఆహారంతో విభిన్న వంటకాలను నిమిషాల వ్యవధిలోనే తయారు చేసుకోవచ్చు. కొన్ని పచ్చళ్లు, పొడులు రోట్లో లేదా రాయిపై నూరుకోవచ్చు. మిక్సీ ఉంటే మిక్సీలోనూ కొన్ని వేసుకోవచ్చు. నూనెల వాడకం, వేపుళ్లు తగ్గించవచ్చు. వండటం, పాత్రలు శుభ్రం చేసుకోవడంలో మహిళలు ఎక్కువ కష్టపడాల్సిన పని ఉండదు. ఖర్చు తగ్గుతుంది. ఇక రుచి అంటారా.. వేరుశనగ, నువ్వుల వంటి నూనె గింజల పొడులు వాడతాం కాబట్టి రుచి అద్భుతంగా ఉంటుంది.

### పూర్వకాలపు నిల్వ రోటి పచ్చళ్లు

ఒకప్పుడు స్టవ్ అవసరం లేకుండానే రోటి పచ్చళ్లు తయారుచేసుకునేవాళ్లు. నూనె తాలింపు కూడా చాలా వాటికి అవసరం లేదు. వేడి వేడి అన్నంలో వీటిని కలుపుకొని తింటే.. ఆ రుచిని మాటల్లో చెప్పలేం. పండు మిర్చి పచ్చడి, టమాటా పచ్చడి, కరివేపాకు పచ్చడి, క్యారెట్ పచ్చడి, మామిడికాయ కొబ్బరి పచ్చడి, దోసకాయ రోటి పచ్చడి, కరివేపాకు క్యారెట్ పచ్చి కొబ్బరి పచ్చడి, ఉల్లిపాయ కారం, దోసకాయ--మామిడి కాయ పచ్చడి, కొత్తిమీర పచ్చడి వంటివి ఇలా తయారుచేసుకోవచ్చు. మామిడి పిందెలతో కూడా నిల్వ రోటి పచ్చడి పెట్టుకోవచ్చు. పుట్న?నల పప్పు, చింతపండు, ఎండుమిర్చి వంటి వాటితో పచ్చడి చేయవచ్చు. పాలకూర, పుదీనా, కొత్తిమీర, ఉసిరి, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి నూరి గ్రీన్ చట్నీ చేసుకుంటే రుచిగా ఉంటుంది. పచ్చి పెసరపప్పు లేదా పెసర్లు, మొలకెత్తిన పెసర్లు, పొట్టు పెసరపప్పుతో పచ్చడి చేసుకోవచ్చు.

### పొడులు

ఎన్ని కూరలు ఉన్నా.. పొడులను వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ మజాయే వేరు. వెల్లుల్లి కారం, పెసరపప్పు పొడి, కంది పొడి, కారప్పొడి, నువ్వుల కారం మొదలైనవి త్వరగా చేసుకోవచ్చు.

### రెడీమేడ్ ఆవకాయ

మామిడి కాయ ఆవబద్దలు మన ఇళ్లలో ఉండే పెద్దలందరికీ తెలుసు. అప్పటికప్పుడు తయారుచేసుకుని అన్నంలో కలుపుకొని తినేయొచ్చు. క్యాలీఫ్లవర్ పచ్చడి, దోస ఆవకాయ, సొరకాయ వంటివి కూడా ముక్కలతో రెడీమేడ్‌గా చేసుకుని ఫ్రిజ్‌లో ఓ 10 రోజుల వరకు నిల్వ ఉంచుకుని వాడుకోవచ్చు.

### చాలా సులభంగా

బ్యాచిలర్లు చాలా సులభంగా, గ్యాస్ అవసరం లేకుండానే తయారుచేసుకునే పచ్చళ్లు చాలా ఉన్నాయి. ఉల్లి--నిమ్మ పచ్చడి, మామిడల్లం పచ్చడి (వేసవిలో వచ్చే మామిడి అల్లంతో), అల్లం కారం, ఉల్లిగడ్డ పచ్చడి, పచ్చిమిర్చి పచ్చడి, పచ్చి టమాటా పండ్లతో నిల్వ పచ్చడి వంటివి ఈ కోవలోకి వస్తాయి.

### మంచి ప్రత్యామ్నాయం

తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచయిత, మిద్దెతోట ప్రచారకులు

కూరగాయలు, నూనె గింజల వంటి సహజ పదార్థాలు వాడతాం కాబట్టి వంటకాలు రుచికరంగా ఉంటాయి. సూక్ష్మ పోషకాలు అలాగే ఉంటాయి. సహజ ఆహార పదార్థాల్లో ప్రాణశక్తి ఉంటుంది. వాడే పదార్థాలు ఎవరి స్తోమతను బట్టి వారు ఎంచుకొనేవెసులుబాటు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి మంచిప్రత్యామ్నాయం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఖర్చు తక్కువ.

### మిక్స్‌డ్ సలాడ్లు

మొలకలు (పెసలు, శనగలుమొదలైనవి), నానబెట్టిన పల్లీలు, క్యారెట్, బీట్ రూట్ తురుము, కీరదోస ముక్కలు, జామకాయ ముక్కలు, కాస్త నిమ్మరసం చల్లిబ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవచ్చు. ఫ్రూట్ సలాడ్లు (వీటిలో డ్రై ఫ్రూట్స్ కావాలంటే కలుపుకోవచ్చు)

### పెరుగు పచ్చడి

పెరుగు పచ్చడి చాలాసులభంగా చేసుకోగలిగేది. తాలింపు లేకపోయినాఫర్వాలేదు. ముల్లంగిపెరుగు పచ్చడి, పచ్చిపులుసు వంటివి అప్పటికప్పుడుతయారుచేసుకోవచ్చు.

### కొబ్బరి తురుముతో


పచ్చి కొబ్బరి తురుము, దంచిన పచ్చి మిర్చి కలిపి అందులో నిమ్మరసం వేసుకోవచ్చు. లేదంటే మామిడికాయ తురుము కలిపినా బాగుంటుంది. పచ్చి పెసరపప్పు,పచ్చి కొబ్బరి తురుము, క్యారెట్ తురుము, కీరా ముక్కలు, నిమ్మరసం, ఉప్పు కలుపుకొంటే కోసంబరి సిద్ధం.

### ఈ రెడీమేడ్ లడ్డూలు--తీపి పొడులు

కేవలం వంటలే కాదు టైమ్ పాస్‌కి, స్నాక్స్‌లా తినడానికి రెడీమేడ్‌గా లడ్డూలు, తీపి పొడులు తయారుచేసుకోవచ్చు. ఇవి పిల్లలకు చాలా బలమైన ఆహారం. మొక్కజొన్న పిండికి, బెల్లం కలిపి సత్తు పిండి తయారుచేసుకోవచ్చు. దానిపై బాదం, కిస్‌మిస్ వంటి డ్రైఫ్రూట్లు అలంకరణ చేసుకుని తినొచ్చు. వేరుశనగ పొడి, బెల్లం కలిపి పొడి చేసుకోవచ్చు. అటుకులు, పచ్చి కొబ్బరి తురుము, బెల్లం తురుముతోనూ లడ్డూ చేసుకోవచ్చు.

# మౌలిక సదుపాయాలకు ఏఐ దన్ను


## క్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కావాలి
## పెద్ద ఎత్తున నిపుణులైన కార్మికులకు డిమాండ్



చరిత్రలో ఎన్నడూ ఎరుగని స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధ (ఏఐ) తోడ్పడుతోందని ఎన్‌విడియా వ్యవస్థాపకుడు, సీఈవో జెన్సెన్ హువాంగ్ చెప్పారు. ఇందుకోసం లక్షల కోట్ల కొద్దీ డాలర్ల పెట్టుబడులు అవసరమన్నారు. ఈ పరిణామాలతో నిపుణులైన కార్మికులకు భారీగా డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఏఐని గతంలోలాగా ఏదో సాధారణ అప్లికేషన్‌లాగా పరిగణించడానికి లేదని, విద్యుత్తు.. ఇంటర్నెట్‌లాగా కీలకమైన మౌలిక సదుపాయంగా చూడాల్సిన పరిస్థితి ఉందని హువాంగ్ ఒక బ్లాగ్‌పోస్ట్‌లో చెప్పారు. 'మనం ఇప్పుడిప్పుడే నిర్మాణాన్ని మొదలుపెట్టాం. ఏదో, కొన్ని వందల కోట్ల డాలర్లను ఇన్వెస్ట్ చేశాం. కానీ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాలంటే ఇది సరిపోదు. లక్షల కోట్ల డాలర్లు కావాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అసాధారణ స్థాయిలో చిప్ ఫ్యాక్టరీలు, కంప్యూటర్ అసెంబ్లీ ప్లాంట్లు, ఏఐ ఫ్యాక్టరీలు నిర్మితమవుతున్నాయి. ఇదంతా కూడా మానవ చరిత్రలోనే అత్యంత భారీ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనగా మారబోతోంది' అని పేర్కొన్నారు.

### అయిదంచెల కేక్..

విద్యుత్, చిప్‌లు, మౌలిక సదుపాయాలు, మోడల్స్, అప్లికేషన్ల మేళవింపుతో కృత్రిమ మేధ అయిదంచెల 'కేక్'గా ఉంటుందని హువాంగ్ అభివరి?ణంచారు. పరిశ్రమల్లో భారీ స్థాయి మార్పుల వల్ల సంప్రదాయ టెక్ రంగం పరిధికి వెలుపల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. 'ఈ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు భారీ స్థాయిలో కారి?మకులు కావాలి. ఏఐ ఫ్యాక్టరీలకు ఎలక్ట్రీయన్లు, ప్లంబర్లు, పైప్‌ఫిట్టర్లు, స్టీల్‌వర్కర్లు, నెట్‌వర్క్ టెక్నీయన్లు, ఇన్‌స్టాలర్లు, ఆపరేటర్లు కావాలి. మంచి జీతభత్యాలు ఉండి, నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలివి. అలాంటి నిపుణులకు కొరత నెలకొంది. ఈ పరివర్తనలో పాలుపంచుకునేందుకు కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీల్లాంటివేమీ అవసరం లేదు' అని హువాంగ్ చెప్పారు. సంప్రదాయ కంప్యూటింగ్ మోడల్‌ను కృత్రిమ మేధ ఏ విధంగా మార్చివేస్తోందనేది ఆయన వివరించారు. ఏఐ మోడల్స్ గతేడాది కీలకమైన దశలను దాటాయని పేర్కొన్నారు. ఔషధాల డిస్కవరీ , లాజిస్టిక్స్, కస్టమర్ సర?వసు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ తదితర రంగాల్లో పెద్ద స్థాయిలో ఉపయోగపడుతోందని, ఆర్థికంగా ప్రయోజనాలను చేకూరుస్తోందని హువాంగ్ చెప్పారు. డీప్‌సీక్--ఆర్1లాంటి ఓపెన్ సోర్స్ మోడల్స్, ఏఐ వినియోగాన్ని మరింత వేగవంతం చేస్తున్నాయని కితాబిచ్చారు.



# వేసవికాలంలో రోజూ కొబ్బరినీళ్లను తాగాల్సిందే..



వేసవికాలం అనగానే మండే ఎండ, అధిక చెమట, అలసట, నీరసం వంటి సమస్యలు గుర్తుకు వస్తాయి. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా అవసరం. చెమట ద్వారా శరీరం ద్రవాలను ఎక్కువగా కోల్పోతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. శరీరం హైడ్రెటెడ్ గా ఉండడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. కనుక వేసవిలో ద్రవాలతో పాటు ద్రవాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా బయట ఎక్కువగా పనిచేసే వారు ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే చక్కెరలు ఎక్కువగా ఉండే శీతల పానీయాల కంటే కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరినీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గడంతో పాటు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి. ఇది సహజమైనది, ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వేసవికాలంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేస్తుంది. ఎండలో ఎక్కువగా తిరిగిన తరువాత కొబ్బరి నీటిని తీసుకోవడం మంచిది. చెమట కారణంగా శరీరం ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పొటాషియం, సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఎలక్ట్రోలైట్స్ తిరిగి శరీరానికి అందుతాయి. శరీరంలో ద్రవసమతుల్యం పునరుద్ధరించడంతో పాటు కండరాల నొప్పులు తగ్గుతాయి. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. అలసట, చర్మంపై రాషెస్, తలనొప్పి వంటి ఎండ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

### కిడ్నీ స్టోన్లకు పరిష్కారం..

వేసవిలో జీర్ణక్రియ సమస్యలు తలెత్తడం సహజం. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల దీనిలో ఉండే బయోఆక్టివ్ ఎంజైమ్స్, సహజ ఆల్కలైన్ గుణాలు జీర్ణాశయానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీంతో ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. వేసవికాలంలో శక్తిని త్వరగా కోల్పోతూ ఉంటారు. అటువంటి సమయంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల దీనిలో ఉండే సహజ చక్కెరలు, మెగ్నీషియం శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. కొబ్బరి నీరు సహజంగానే డయురెటిక్ గా పని చేస్తుంది. ఇది మూత్రవిసర్జనను పెంచి శరీరంలో విషాలను, వ్యర్థపదార్థాలను బయటకు పంపుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్ల వంటి సమస్యలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా తయారవుతుంది. కొబ్బరి నీటిలో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరం మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. కనుక ఈ నీటిని తాగడం వల్ల బీపీ అదుపులో ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీరు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని కూడా మితంగా తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులు, క్రానిక్ కిడ్నీ డిసీజ్, అధిక రక్తపోటు, పొటాషియం ఉన్న ఆహారాలను మితంగా తీసుకునే వారు కొబ్బరి నీటిని వైద్యుల సూచన మేరకు తీసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.



# పొట్టులోనే పుట్టెడు



వేసవితోపాటే తాటి ముంజల సీజన్ కూడా వచ్చేస్తుంది. మండే ఎండల నుంచి.. ఈ ఐస్ ఆపిల్ ఎన్నోరకాలుగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, చాలామంది తాటి ముంజల పైన ఉండే పొట్టును పక్కన పడేస్తుంటారు. కానీ, అందులోనే అసలైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు తాటి ముంజలపైన లేత పసుపు రంగులో ఉండే పల్చని పొట్టులో.. ఫైటోకెమికల్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి.. కణాల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పొట్టులో అధిక శాతం లభించే పీచు పదార్థం.. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. వేసవిలో వచ్చే మలబద్ధకాన్నీ నివారిస్తుంది. ఇక తాటి ముంజలు శరీరానికి ఎంత చలువ చేస్తాయో.. పైన ఉండే పొట్టుకూడా అంతే స్థాయిలో శరీర వేడిని తగ్గిస్తుంది. ఎండ వల్ల వచ్చే కడుపులో మంట, ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. వేసవిలో చెమటకాయలు, ఎర్రటి దద్దుర్లు లాంటివి పలకరిస్తాయి. ఈ చర్మ సమస్యలకు తాటి ముంజలపై ఉండే పొట్టుతో చెక్ పెట్టొచ్చు. ఈ పొట్టుతో నేరుగా చర్మంపై రుద్దడం వల్ల.. దురద, చెమటకాయలు తగ్గుతాయి. అయితే, ముంజలు లేతగా ఉన్నప్పుడే ఈ పొట్టు మృదువుగా, రుచిగా ఉంటుంది. ముంజలు ముదిరిపోతే.. పొట్టు కూడా వగరుగా మారుతుంది. జీర్ణం అవ్వడానికి సమయం పడుతుంది. కాబట్టి, లేత ముంజలపై ఉండే పొట్టును తినడమే మంచిది.

# అన్నదాత సుఖీభవ-పి.యం కిసాన్ పథకం

### జిల్లాలో 279100 రైతు కుటుంబాలకు అన్న దాత సుఖీభవ పథకం 3వ విడత గా రూ 111.64 కోట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, మహి న్యూస్, మార్చి 12: జిల్లాలో 2,79,100 రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం వస్తుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం "సూపర్ సిక్స్" కార్యక్రమంలో భాగంగా అన్న దాత సుఖీభవ-పి.యం. కిసాన్ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతీ రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం క్రింద సంవత్సరానికి రూ 20,000/- ఇవ్వబడుతుందన్నారు. 3 విడతలుగా విడుదల చేయబడుతుందన్నారు. స్వంత భూమి కలిగి సాగు చేస్తున్న భూ యజమానులకు, రోఫర్ భూములు సాగు చేస్తున్న రైతు కుటుంబాలకు రూ 20,000/- ( కేంద్ర ప్రభుత్వం వారి పి. యం. కిసాన్ పథకానికి సంబందించి రూ.6000/-లు కూడా కలుపుకుని ) వారి ఆధార్ నెంబరుతో లింక్ బ్యాంక్ ఖాతాలలోకి చేయబడుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాకి సంబందించి 279100 రైతు కుటుంబాలకు అన్న దాత సుఖీభవ పథకం క్రింద రూ.4000/-లు చొప్పున 3వ విడతగా రూ.111.64 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు గురువారం (12వ తేదీన) విడుదల చేయుచున్నారు. అలాగే 2,23,350 రైతు కుటుంబాలకు పి.యం కిసాన్ పథకం క్రింద రూ.44.67 కోట్లు భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విడుదల చేయుచున్నట్లు చెప్పారు. గురువారం మొత్తం రూ.156.31 కోట్లు జమచేయబడుచున్నది. శ్రీకాకుళం జిల్లా నియోజక వర్గాల వారీగా అన్నదాత సుఖీభవ-పి.యం. కిసాన్ పథకం క్రింద విడుదల చేయబడుతున్న పెట్టుబడి సాయం వివరాల స్టేట్మెంట్ జత చేయబడినది. 13వ తేదీన మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో. వ్యవసాయ శాఖ ఎడిఎ, టెక్కలి 8331056220 నరసన్నపేట నియోజకవర్గంలో నరసన్నపేట మండలం మార్కెట్ కమిటీ ప్రాంగణంలో.. ఎడిఎ, నరసన్నపేట 8331056201 శ్రీకాకుళం నియోజకవర్గంలో.. శ్రీకాకుళం మండలం ఎస్ ఎస్ వలస (ఓపెన్ ప్లేస్) ఎడిఎ, శ్రీకాకుళం, 8331056202.. ఆమదాలవలస నియోజకవర్గంలో.. ఆమదాలవలసలో శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్, కొర్లకోట.. ఎడిఎ-ఎస్టీఎల్, 8331056192 ఎచ్చెర్ల నియోజకవర్గంలో.. రణస్థలం ఎంపిడిఓ ప్రాంగణంలో ఎడిఎ, డిఆర్సీ 8331056182.. పాతపట్నం నియోజకవర్గంలో.. ఎంఎఓ కార్యాలయం ప్రాంగణంలో.. ఎడిఎ, కొత్తూరు, 8331056208 పలాస నియోజకవర్గంలో.. పలాస మండలం బ్రాహ్మణతర్ల ఓపెన్ ప్లేస్, ఎడిఎ పలాస, 8331056199 ఇచ్ఛాపురం నియోజకవర్గంలో... కవిటి మండలం లోల నారాయణమూర్తి కళ్యాణ మండపం.. ఎడిఎ, సోంపేట 8331056197. ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పి.యం. కిసాన్ 3 ఇన్స్టాల్మెంట్లు మొత్తం కలిపి 279100 రైతు కుటుంబాలకు రూ.526.63 కోట్లు జమ చేయబడినట్లు చెప్పారు.

# టైలరింగ్, కంప్యూటర్ ట్యాలి, బ్యూటీ పార్లర్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ

గుంటూరు, మహి న్యూస్, మార్చి 12 : టైలరింగ్, కంప్యూటర్ ట్యాలి, బ్యూటీ పార్లర్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యూనియన్ గామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టైలరింగ్ కోర్సును ఏప్రిల్ 2వ తేదీన, కంప్యూటర్ ట్యాలి కోర్సును ఏప్రిల్ 6వ తేదీన, బ్యూటీ పార్లర్ కోర్సును ఏప్రిల్ 20వ తేదీన ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని వివరించారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. కంప్యూటర్ ట్యాలీలో కోర్సును పురుషులు కూడా అర్హులేనని చెప్పారు. ఉచిత శిక్షణ కాలంలో ఉచిత భోజన సదుపాయం, ఉచిత హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. 19 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా తమ వివరాలను గుంటూరు కొత్తపేట ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, డోర్ నెంబరు 14-1-14 చిరునామాలో ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధార్ కార్డు కాపీ, నాలుగు పాస్పోర్టుజు ఫోటోలు, 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వివరాలకు 08632336912, 9700687696, 8125397953, 9949930155 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

# ఘనంగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ క్రీడలు



గుంటూరు, మహి న్యూస్, మార్చి 12 : ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది క్రీడలు గుంటూరు పెరేడ్ గ్రౌండ్ లో గురువారం ఘనంగా జరిగింది. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డా. కె. శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 50 మీటర్లు, వంద మీటర్లు, నాలుగు వందల మీటర్ల పరుగు పందేలు, వాలి బాల్, షాట్ పుట్, లాంగ్ జంప్, టెన్ని కోయిట్, ట్రిపుల్ జంప్, చెస్ తదితర విభాగాల్లో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించారు. శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందని చెప్పారు. నిత్యం విధులు నిర్వహణలో ఉండటం జరుగుతోందని, ఇటువంటి క్రీడలు మానసిక, శారీరక ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉద్యోగులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలని తద్వారా విధులు సమర్థవంతంగా నిర్వహించగలరని చెప్పారు. క్రీడల్లో పాల్గొనాలని, యోగా చేస్తూ ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. రోజులో కనీసం ఒక గంట పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విధులు ఎంత ముఖ్యమో కుటుంబం అంత ముఖ్యమని, కుటుంబానికి కూడా కొంత సమయం కేటాయించాలని, పిల్లల చదువు, భవిష్యత్తు పట్ల కొంత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అడిషనల్ యస్. పి ఎ ఆర్ డి. హనుమంతు, గుంటూరు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ కుమారి, రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామేశ్వరరావు, కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యశోదర దేవి, ఉమ్మడి గుంటూరు జిల్లా కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటయ్య, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన పాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



తాళ్లరేవు మండలం, మహి న్యూస్, మార్చి 12. ముమ్మిడివరం మండలం అనాతవరం శివారు సింగరాయపాలెం గ్రామంలో మత విద్వేషాలు రేకెత్తించేలా ప్రసంగించిన చర్చి పాస్టర్పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జనసేన, సభ్యులు సుంకరపాలెం బైపాస్ లో నిరసన వ్యక్తం చేశారు.. మహిళా దినోత్సవం సందర్భంగా చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ బి. చంటి దొర అలియాస్ డేనియల్ కెనడి ఉప




ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటే నడిరోడ్డుమీద ముక్కలు, ముక్కలుగా నరుకుతారు, సనాతన ధర్మం అంటే మహిళలను అవమానించినట్లే, మీ తల్లిని, చెల్లిని, అమ్మను అవమానించినట్లేనని పాస్టరు మైకులో ప్రసంగించిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన,నాయకులు,కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి కోరంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అనంతరం పాస్టరుపై కఠిన చర్యలు తీసుకోవాలని. కోరారు. జైశ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు కూడా స్పందించాలని కోరారు. మళ్లీ ఇటువంటి సంఘటనలో పునారావతం కాకుండా ప్రభుత్వం చూసుకోవాలని, లేనిపక్షంలో మరింత కఠినంగా ఉద్యమాలు చేపడతామని. జనసేన నాయకులు. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడబాల శివ,గాజుల బాబీ, లంకమన బంగారం,కొమ్మిరెడ్డి బద్రి,మద్దూరి సూర్య ప్రకాష్, ఖండవిల్లి నారాయణ రావు, కంచుమర్తి హరికృష్ణ, పెద్దిరెడ్డి సుభాష్, కోన సత్తియ్య, మణికంఠ, నున్న అంజి, పెద్దిరెడ్డి ప్రసాద్,మాకిరెడ్డి సత్తిబాబు, నరహరిశెట్టి సతీష్, నరహరిశెట్టి గణేష్,పెడికొండల అజయ్,తోట మధు, బాపన్న,యానాం, సుంకర పాలెం పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు.పాల్గొన్నారు.

# జిప్మర్ ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ డే






యానాం, మహి న్యూస్, మార్చి 12.: శరీర అవయావల్లో కీలకమైన కిడ్నీలను కాపాడుకోవడానికి సరైన ఆహారనియామాలు పాటించాలని జిప్మెర్ ప్రధానవైద్యాధికారి డాక్టర్ ఆనంద్రాజ్ పేర్కొన్నారు. గురువారం కిడ్నీ డే ను పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కిడ్నీలను కాపాడుకునేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అతిగా తీసుకోకూడని ఆహారపదార్థాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్తికేయన్, వై రామకృష్ణ, పి ప్రజూన్, బిందు ప్రియాంక, టెక్నీషియన్ రాధాకృష్ణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు

# ఎయిర్ ఫోర్స్ లో చేరండి... అద్భుత భవిష్యత్తుకు పునాది వేయండి

### 15న తెలంగాణ రాష్ట్ర పురుష అభ్యర్థులకు



గుంటూరు, మహి న్యూస్, మార్చి 12 : నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి అనూహ్య స్పందన లభించిందని సెంట్రల్ ఎయిర్ మెన్ సెలెక్షన్ బోర్డు ప్రెసిడెంట్ (న్యూ ఢిల్లీ) గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ చబ్బా అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరండి, అద్భుతమైన భవిష్యత్తుకు పునాది వేయండి అని యువతకు పిలుపునిచ్చారు. నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సి.ఎ.ఎస్.బి ప్రెసిడెంట్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ వివరాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష యువతకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, విశ్వవిద్యాలయం, పోలీస్ శాఖ మంచి సహాయ సహకారాలు అందించిందని అన్నారు. హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు నిర్దేశించిన వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యర్థులకు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. నేరుగా ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీలో అర్హతగల అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు.

### 7 వేల మంది ఆంధ్ర ప్రదేశ్ పురుష అభ్యర్థులు హాజరు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పురుష అభ్యర్థులకు మార్చి 12న నిర్వహించిన ఓపెన్ ర్యాలీకి ఏడు వేల మంది హాజరు అయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళా అభ్యర్థులు వెయ్యి మంది హాజరు అయ్యారని వివరించారు. పురుష అభ్యర్థులు 11వ తేదీ రాత్రి నుండే రావడం ప్రారంభించారని, అన్ని ఏర్పాట్లు చేసామని వివరించారు. తెలంగాణ పురుష అభ్యర్థులకు మార్చి 15న ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుండి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష అభ్యర్థులు అర్హులన్నారు. కనీస ఎత్తు 152 సెం.మీ. (స్త్రీ మరియు పురుషులు), ఇంటర్మీడియట్ (10o2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం మరియు ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. 1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. రాత పరీక్షకు ప్రశ్న పత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుందని, ఒక తప్పు జవాబుకు పావు మార్కు తీసివేయడం జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీ కీ హాజరు కావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికేట్లు (ఠ మరియు ఠ×× పాసైన సర్టిఫికేట్లు లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికేట్లు), నివాస ధృవీకరణ (డొమిసైల్ సర్టిఫికేట్), ఎన్.సి.సి సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే), ఆధార్ కార్డ్, ఈ-మెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్ కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకురావాలని వివరించారు. ఉదయం 4 గంటల నుండే అనుమతి... ఉదయం 10 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి లేదు తెలంగాణ పురుష అభ్యర్థులు మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల నుండి10 గంటలు వరకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరు కావాలని కోరారు. ఉదయం 4 గంటలకు వచ్చినా అనుమతి ఉంటుందని, ఉదయం 10 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆర్.టి.సి బస్సులను విజయవాడ, గుంటూరుల నుండి నడుపుతోందని ఆయన చెప్పారు. అభ్యర్థులు అభ్యర్థులు మధ్యవర్తులను నమ్మి మోసపోరాదని కోరారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు.

# జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం




పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి

అమరావతి, మహి న్యూస్, మార్చి 12:- పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3జ ఫార్ములను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై



ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్బీ వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం

"ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తాం. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా కోవిల్ తిరుమంజనం....



తిరుపతి ,మహి న్యూస్ , మార్చి 12 : తిరుపతి పరసాల వీధిలో వెలసిన శ్రీ రేణుక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం భక్తి శ్రద్ధలతో కోవిల్ తిరుమంజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో అమ్మవారికి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుగంధ ద్రవ్యాలు, పవిత్ర జలాలతో శుద్ధి చేసి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే ఉత్సవాలకు తిరుపతి నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్కల మోహన్ , ఉపాధ్యక్షులు అన్నం ముని సుబ్రహ్మణ్యం , గౌరవ ప్రత్యేక ఆహ్వానితులు బస్వా బాలసుబ్రమణ్యం , చుక్కల దాము , గౌరవ సలహాదారులు దాన వెంకటేశ్వర్లు , అదనపు ఉపాధ్యక్షులు బలరాం , కన్వీనర్లు బస్వా దొరయ్ , మోహన్ విక్కీ , సెక్రటరీలు అన్నం జ్యోతి కుమార్ , కర్ణాటం గిరి , కోశాధికారి మురళీమోహన్ , సహాయ కోశాధికారి దాన లోకేష్ , మీడియా సమన్వయకర్త ప్రకాష్ బచ్చు , సహాయ సమన్వయకర్తలు నాగరాజు రంగయ్య , రూపం సాగర్ బచ్చు తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




తిరుపతి,మహి న్యూస్, మార్చి 12 : టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు మధ్యాహ్నం ³ాణ బిల్డింగ్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభమైంది. టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీతో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సేవలు అందిస్తున్న చీర్ల కిరణ్ మరియు బృందాన్ని ఆయన కొనియాడారు. ఇదే స్ఫూర్తితో తిరుపతిలోని మరికొన్ని ప్రాంతాల్లో యువత చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, కోశాధికారి గుంటూరు రేఖ, సభ్యులు మణికంఠ, అశోక్, అశోకన్, వెంకటనాగులు, రమణ, పార్థసారధి, రమాదేవి, ఈశ్వర్ నాయక్, సునీల్ కుమార్ యాదవ్, గుణ, తేజేశ్వర్ రెడ్డి, యోగేష్, నాగరాజు, కొమ్మ రెడ్డెప్ప, మల్లికార్జున పాల్గొన్నారు. వీరితో పాటు ఎలక్ట్రికల్, క్యాంటీన్ మరియు ట్రాన్స్‌పోర్ట్ విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్చి 15న తిరుమలలో తాళ్లపాక అన్నమయ్య 523వ వర్ధంతి మహోత్సవం

తిరుమల ,మహి న్యూస్, మార్చి 12 : పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యల 523వ వర్ధంతి మహోత్సవాన్ని మార్చి 15న తిరుమలలో టీటీడీ నిర్వహించనుంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా బయల్దేరి సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించనున్నారు. అటు తరువాత స్వామివారు ఉభయదేవేరులతో కలిసి ఆలయానికి వేంచేపు చేస్తారు.

## శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో



తిరుపతి , మహి న్యూస్,మార్చి 12 : కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి మహాస్వామివారిని టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి కల్యాణ మండపాల వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం టీటీడీ ఇటీవలి కాలంలో నిర్వహిస్తున్న పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈవో స్వామివారికి వివరించారు. టీటీడీ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలను స్వామివారు అభినందించి ఆశీస్సులు అందించారు.

## టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింత పెంచుతాం

### త్పత్తుల పంపిణీపై ప్రత్యేక దృష్టి - టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్



తిరుపతి ,మహి న్యూస్,మార్చి 12 : టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సుమారు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం మరియు ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. టిటిడి సమాచార కేంద్రాల ద్వారా ఈ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, నందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది, హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాంపూ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామని చెప్పారు. కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో ఈ పంచగవ్య ఉత్పత్తులను టిటిడి తయారు చేస్తోందని చెప్పారు. పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలించిన జేఈవో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల డైరెక్టర్ డా. ఎ.వి.ఎన్. శివకుమార్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బంగారుపాళ్యం మండలంలో ఘనంగా వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్.

చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మార్చి 12.: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కరిడివారి పల్లి నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం



ఉదయం 10 గంటలకు వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, జై వైయస్సార్ జై జై వైయస్సార్ అంటూ కార్యకర్తల ఆధ్వర్యంలో నినాదాలు హోరెత్తించారు. తదుపరి డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన వారికి స్వీట్స్ పంచిపెట్టారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వంతో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు ఎంతో దెబ్బతిన్నారని, రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పూతలపట్టు నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర పాలయకిరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు లలిత థామస్, మండల జడ్పిటిసి సోమశేఖర్,



ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి, జయ కుమార్, మండల కో-ఆపరేటివ్ మాజీ చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, వైసిపి సీనియర్



నాయకులు ప్రవీణ్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, ఎల్లప్ప, మొగిలిశ్వర్, గోవింద స్వామి, సర్దార్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, ఆర్.కామరాజు, తగ్గువారి పల్లి సర్పంచ్ పి.వాణిప్రియ, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు, జిల్లా యువత మాజీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జయశంకర్, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు సుబ్రమణ్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువత అధ్యక్షులు గజేంద్ర, మాజీ యువత అధ్యక్షులు జగదీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్, బిసి నాయకులు కరుణాకర్, తగ్గువారి పల్లి వైసిపి నాయకులు షాకీర్, ఖాదర్ బాషా, ముబారక్, ఎం వి గిరి కుమారస్వామి, స్థానిక కరిడి వారిపల్లి సర్పంచ్ ఆశ రాజేష్, సోషల్ మీడియా మోహన్, యువత శ్రావణ్, శివకుమార్, అశోక్, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు




చంద్రగిరి, మహి న్యూస్, మార్చి 12 : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వాడవాడలా మిన్నంటాయి. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు నివాళులు అర్పించిన అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. ఒకే జెండా, ఒకే అజెండాతో గత 15 ఏళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. రామచంద్రాపురం మండలం పీవీ పురం, చంద్రగిరి పార్టీ కార్యాలయం, పాకాల ఆర్టీసీ బస్టాండు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. పీవీ పురంలో గ్రామస్తులతో కలిసి అల్పాహారం స్వీకరించిన ఆయన, చంద్రగిరిలో గజమాలతో సత్కారం పొందారు. తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో కూడా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాయి. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు మరియు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అలిపిరి వద్ద భక్తుల లగేజి కౌంటర్‌ను పరిశీలించిన టీటీడీ ఈవో



తిరుపతి మహి న్యూస్ మార్చి 12: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అలిపిరి వద్ద ఏర్పాటు చేసిన లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర పరిశీలించారు. టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తో కలిసి గురువారం టిటిడి ఈవో తనిఖీలు నిర్వహించారు. భక్తులు అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళ్లే సమయంలో తమ లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఈవోకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా రూపొందే క్యూఆర్ కోడ్‌తో కూడిన రసీదు భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 6 వేల బ్యాగులు, ప్రత్యేక పర్వదినాల్లో 10 వేల వరకు బ్యాగులు తిరుమలకు భద్రంగా రవాణా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం ఈవో లగేజి కౌంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అలిపిరి ఏవిఎస్వో రమేష్ కృష్ణన్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా



చిత్తూరు, మహి న్యూస్, మార్చి 12: చిత్తూరు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగ దారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా కొనసాగు తుందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ రాజేంద్రన్ గురువారం ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాకు ఇరాన్ ,ఇజ్రాయిల్ , యుద్ధ కారణంగా గ్యాస్ సరఫరాలో ఏ విధమైన కొరత లేదని యథా విధిగా సరఫరా ఉంటుందని తెలియజేయడమైనది. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశ్యంతో వెంట వెంటనే వినియోగదారులు ఆన్లైన్‌లోగ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని, సింగల్ సిలిండర్ కలవారికి 25 రోజుల వ్యవధి మరియు డబల్ సిలిండర్ కలవారికి 30 రోజుల వ్యవధిలో మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలియజేయడమైనది. జిల్లా నందు గ్యాస్ సిలిండర్లు సరఫరాలో కొరత ఏర్పడుతుందని ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేయడమైనది. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసినపుడు, వినియోగదారులు ఙాా ద్వారా ధృవీకరణ మాత్రమే చేయవలసి ఉంటుందని తెలియజేయడమైనది. ఆసుపత్రులు, హాస్టల్స్, ప్రభుత్వ సేవలు. వెల్ఫేర్ సంస్థల వంటి అత్యవసర రంగాలకు గ్యాస్ సరఫరా కొనసాగుతుందని తెలియజేయడమైనది, యిప్పటివరకు ఎవరైతే, గ్యాస్ కనెక్షన్ కు వ-ఎఎష చేయించుకోలేదో వారు వెంటనే సంబంధిత ఏజెన్సీ ద్వారా వ-ఎఎష చేయించుకోవాలని తెలియజేయడమైనది. గ్యాస్ వినియోగదారులు అవసరానికి మించి, గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయరాదని తెలియజేయడమైనది. జిల్లా నందు గల అందరు గ్యాస్ ఏజెన్సీల యజమానులు వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా నిండు సిలిండర్లు సరఫరా చేయవలయునని కోరడమైనది. అదే విధముగా జిల్లా నందు గల అందరు తహశీల్దార్లు మరియు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్లు వారి పరిధిలో గ్యాస్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగ కుండా సరఫరా జరుగునట్లు పర్యవేక్షించవలయునని కోరడమైనది. పై ప్రకటనలో తెలిపారు,

## జిల్లాలో రైతులకు రూ. 115.81 కోట్ల లబ్ధి

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 12: పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు శుక్రవారం రైతుల ఖాతాలో రూ. 6వేలు జమ కానుంది. అసోంలో జరిగే కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ప్రత్యేక లైవ్ టెలికాస్ట్ ద్వారా ప్రధాని మోదీ, అస్సాం రాష్ట్రంలోనే గౌహతి నందు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని నిధులు విడుదల చేయనున్నారు. జిల్లాలో పీఎం కిసాన్ కిందరూ.2 వేల చొప్పున.. రూ. 33.51 కోట్లు విడుదల కానున్నాయి. అలాగే అన్న దాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల చొప్పున 2,05,753 మంది రైతులకు 5.82.30 కోట్లు విడుదల చేయనుంది. మొత్తం రూ.115. 81 కోట్ల మేర రైతులకు లబ్ధి జరగనుందని అన్ని నియోజకవర్గంలోని ప్రధాన కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు రూరల్ పరిధిలో గుడిపాల మండలం చిత్తూరు నియోజకవర్గ స్థాయిలో ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేయునట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

## మార్చి 17న నగరిలో భారీ 'జాబ్ మేళా'

### 20 ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం

### రూ. 13,000 నుండి రూ. 30,000 వరకు వేతనం

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 12 : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్డీసీ) మరియు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ (మంగళవారం) నగరిలోని ప్రభుత్వ డిగ్రీ ఉ పి.జి కళాశాల లో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ యమ్. గుణశేఖర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జాబ్ మేళాకు సంబంధించిన ముఖ్యాంశాలు:

పాల్గొనే కంపెనీలు: సుమారు 20 ప్రముఖ కంపెనీలు ఈ నియామక ప్రక్రియలో పాల్గొంటున్నాయి.

అర్హతలు: పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్ మరియు బీ .పార్మసి ఉత్తీర్ణులైన వారు అర్హులు.

వయోపరిమితి: 18 ఏళ్ల నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరుకావచ్చు.

వేతనం: ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 13,000 నుండి రూ. 30,000 వరకు వేతనం లభిస్తుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అభ్యర్థులు తమ వెంట విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డ్ మరియు బయోడేటాతో హాజరుకావాలి. మరిన్ని వివరాలకు సంప్రదించండి: రసూల్: 6300954441 నగరత్నం: 8520048041

## మార్చి 27, 28, 29 తేదిలలో జిల్లా స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు-2026


### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



శ్రీకాకుళం, మహి న్యూస్, మార్చి 12: ఎ.పి రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు-2026ను ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం తెలిపారు. మూడు రోజులపాటు స్థానిక కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడా పోటీలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నాయకత్వంలో నిర్వహించబడతాయన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు తమ తమ రెవెన్యూ డివిజన్ల తరఫున పాల్గొనవలసిందిగా తెలిపారు. ఈ క్రీడా ఉత్సవంలో కలెక్టరేట్, టెక్కలి, శ్రీకాకుళం, పలాస అనే నాలుగు యూనిట్లు పాల్గొని టీమ్ ఈవెంట్లలో పోటీ పడనున్నాయన్నారు. పై టీం ఈవెంట్లతో పాటుగా పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా వివిధ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కేరమ్స్, చెస్, షెటిల్, మ్యుజికల్ చైర్, స్కిప్పింగ్, షార్ట్ పుట్, వాకింగ్, రన్నింగ్, మొదలగునవి నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ కలెక్టర్, వి.ఆర్.ఎలు, వి.ఆర్.ఓలు, గ్రామ సర్వేయర్లు కూడా పాల్గొంటారన్నారు. రెవెన్యూ ఉద్యోగుల మధ్య ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయన్నారు. జిల్లా రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎ.పి రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. టీమ్ ఈవెంట్లకు సంబంధించిన మ్యాచ్లుకు ఈ దినము సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ఎ.పి రెవెన్యూ సర్విసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి, బి.వి.వి.ఎన్.రాజు, కోశాధికారి మురళీధర్ నాయక్, కలెక్టరేటే ఎ.ఓ. జి.ఎ.సూర్యనారాయణ, సోనికిరణ్, కామేశ్వరరెడ్డి, నయోమి, మధుప్రియ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేగం పెంచండి..

### పలు ప్రాజెక్టులకు భూసేకరణపై జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం



ఒంగోలు, మహి న్యూస్, మార్చి 12 : రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండోసోల్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనాకుమారి సమీక్షించారు. కందుకూరు సబ్ కలెక్టర్ డి.హిమ వంశీతో కలిసి సంబంధిత అధికారులతో బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆమె చర్చించారు. భూ సేకరణలో పురోగతి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. వీటిని సత్వరం పూర్తిచేసేలా చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నాగిరెడ్డి, నాసరయ్య, ఇండోసోల్ కంపెనీ ప్రతినిధులు ఐ.వి.రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, పోర్టు, మ్యారీటైం బోర్డు అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com

# నగర ప్రగతికి పాటు పడ్డాం..!

## ఐదేళ్లలో అనేక మార్పులను తీసుకొచ్చాం

## పౌరులుగా అభివృద్ధికి సహకారం కొనసాగిస్తాం

## ముగిసిన పాలకవర్గ తుది సర్వసభ్య సమావేశం

## సభ్యులకు సత్కారం, విందు, బ్యాగు కానుకలు

## 2026-27 బడ్జెట్‌కు ఆమోద ముద్ర

## 72 అజెండాలకు గ్రీన్ సిగ్నల్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: నగర ప్రగతికి గడిచిన ఐదేళ్లుగా ఎంతగానో పాటు పడ్డామని, మున్ముందు సైతం నగరాభివృద్ధికి పౌరులుగా తమ వంతు సహకారం కొనసాగిస్తామని మేయర్ బి.వై. రామయ్య, కార్పొరేటర్లు ఉద్ఘాటించారు.గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన తుది సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చివరి సమావేశం కావడంతో మేయర్, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లకు అలాగే ప్రస్తుత పాలకవర్గం సభ్యులు ఎన్నికై అనారోగ్య కారణాలతో మృతి చెందిన గిప్పన్, అనివార్య కారణాలతో పదవి కోల్పోయిన కాశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక, బ్యాగును కమిషనర్ పి.విశ్వనాథ్ అందించారు. అలాగే పాలకవర్గ సభ్యులు, అధికారులు, పాత్రికేయులు విందు భోజనం ఆరగించారు.తొలుత 2026-27వ



సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు. అనంతరం 72 అజెండా తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.వీధీ దీపాలు, ఆక్రమణలు, వెండర్ జోన్లు, ట్రేడ్ లైసెన్స్ వంటి అంశాలపై చర్చించారు.సమావేశంలో డిప్యూటీ మేయర్లు సిద్దారెడ్డి రేణుక, నాయకల్లు అరుణ,అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు,మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి నాగ



ప్రసాద్ బాబు, ఇంచార్జీ సిటి ప్లానర్, ఆర్ఓ జునైద్, వివిధ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు మండలం లో ఆప్టా సభ్యత్వం విస్తృతంగా నమోదు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు నాయకత్వం లో నంద్యాల జిల్లా ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ, జిల్లా ఆర్థిక కార్యదర్శి మహబూబ్ భాష మరియు కర్నూలు జిల్లా నాయకుడు నాగార్జున నందికోట్కూర్ మండలం లో బ్రాహ్మణకోట్కూర్, వడ్డెమాను,అల్లూరు, మల్యాల,నందికొట్కూరు,10 బొల్లవరం మరియు దామగట్ల గ్రామాల్లో యందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల యందు మరియు మండల పరిషత్ పాఠశాల ల యందు పని చేయుచున్న టీచర్లను సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు వారి యొక్క సమస్య లను అడిగి తెలుసుకొన్నారు.మండలం లో ఉన్న ఆప్టా నాయకత్వం చురుకుగా పని చేస్తుందని వారి యొక్క సమస్య లను పరిష్కారం కొరకు కృషి చేస్తామని, తాను ప్రతి శుక్రవారం రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ సమావేశం యందు పాల్గొనటం జరుగుతుందని తమ సమస్యలను తన యొక్క ఫోన్ నెంబర్ 9849229829 కు తెలియచేస్తే ఆ విషయాన్ని డైరెక్ట్ గా కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్తాను అని తెలియ చేశారు.ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్టా) లో సభ్యులు గా స్కూల్ అసిస్టెంట్ లు , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు సెకండరీ గ్రేడ్ టీచర్ లు చేరవచ్చును.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన మొట్ట మొదటి ఉపాధ్యాయ సంఘం ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) .ఈ సంఘం యొక్క నియమం ప్రకారమే సభ్యత్వం ఇవ్వటం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ పేర్కొన్నారు.




# మామిదాలపాడు సొసైటీ బ్యాంకు నూతన భవనం ప్రారంభోత్సవం

## కెడిసిసిబి చైర్మన్, డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండలం మామిదాలపాడు గ్రామంలో నిర్మించిన సొసైటీ బ్యాంకు నూతన భవనాన్ని కర్నూలు కేడీసీసీబీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన నాయకులకు గ్రామస్తులు, పార్టీ నాయకులు, రైతులు అపూర్వ స్వాగతం పలికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రైతుల అభివృద్ధికి సహకార బ్యాంకులు బలమైన ఆధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా అండగా నిలిచే విధంగా ఈ సొసైటీ బ్యాంకు సేవలు అందించనుందని తెలిపారు.





మామిదాలపాడు గ్రామంలో నిర్మించిన ఈ నూతన భవనం ద్వారా రైతులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతులు అభివృద్ధి చెందితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో మామిదాల పాడు సొసైటీ చైర్మన్ .స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సొసైటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టుకు దరఖాస్తుల గడువు మార్చి 30 వరకు పొడిగింపు




కర్నూలు, మహి న్యూస్, మార్చి 12: కర్నూలు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ కింద డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పోస్టుకు దరఖాస్తుల సమర్పణ గడువును 2026 మార్చి 30 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి-కమ్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తెలిపారు. ఈ మేరకు ముందుగా 23-02-2026 తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ నం.04/2026 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడినట్లు పేర్కొన్నారు. గౌరవ ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు దరఖాస్తుల గడువు 10-03-2026 నుండి 30-03-2026 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించబడినట్లు తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హత గల అభ్యర్థులు ఈ పొడిగించిన గడువులో తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని సూచించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర నిబంధనలు మరియు షరతులు యథాతథంగా కొనసాగుతాయని తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు సముదాయం, కర్నూలు ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: కర్నూలు మండలం పసుపుల గ్రామంలోని మసీదులో ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఈరోజుకీ ఉపవాస విరమణ చేసి రంజాన్ మాసం యొక్క ఆధ్యాత్మికత, సౌహార్దత గురించి మాట్లాడారు.అన్ని మతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం సమాజానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. ముస్లిం పెద్దలు, యువత ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ని సాదరంగా ఆహ్వానించి ఇఫ్తార్ విందులో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ముస్లిం పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జడ్పీలో 8 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాల కల్పన



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి12: కర్నూలు జిల్లా పరిషత్ పరిధిలో 8 మందికి కారుణ్య నియమాకాల కింద ఉద్యోగాలు కల్పించినట్లు జడ్పీ సీఈవో తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్తు యాజమాన్య పరిధిలో ఖాళీగా ఉన్న జూనియర్ సహాయకులు (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) మరియు టైపిస్ట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) పోస్టు లందు అర్హత మరియు వారి అభీష్టము మేరకు వారికి కారుణ్య నియామకము క్రింది ఉద్యోగము కల్పించడమైనదన్నారు. ఈ సంధర్భంగా జడ్పీ సీఈఓ జి. నాసర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి సర్వీస్ లో ఉంటూ చనిపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు కుటుంబములో ఒకరికి కారుణ్య నియామకము క్రింద ఉద్యోగము కల్పించడమైనదన్నారు.కావున మంచి సేవలందించి ప్రభుత్వానికి మరియు సమాజానికి సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని మరియు కుటుంబానికి కూడా బాసటగా నిలవాలని తెలిపారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కారుణ్య నియామకము క్రింద ఉద్యోగము కల్పిస్తూ సాధ్యమైనంతవరకు వారికి అనుకూలమైన ప్రదేశాలలో నియామకము చేయడమైనదని,కావున మంచి సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ అందరికీ కూడా అభినందనలు తెలియజేశారు.1 ఎ. వినయ్ రాజు జూనియర్ అసిస్టెంట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, పి ఆర్ ఐ , సబ్-డివిజన్ నంద్యాల.2.టి.రంగస్వామి (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, జడ్.పి.హెచ్.ఎస్, రామల్లకోట, వెల్దుర్తి.)3.పి. శ్రీల్ చందన, (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) జడ్.పి.హెచ్.ఎస్ హుస్సేనపురం, ఓర్వకల్.) 4.వై.వైష్ణవి,(జూనియజూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ జడ్.పి.హెచ్.ఎస్(జి), కోయిలకుంట్ల) 5.హెచ్. అశ్వత్ బాషా (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్,, జడ్.పి.హెచ్.ఎస్ దీబాగుంట్ల, గోస్పాడు) 6.బి. జ్ఞాన సందీప్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్,ఎంపీపీ, వెల్దుర్తి) 7.ఎం. అజయ్ డేనియల్ ప్రకాష్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్,ఎంపీపీ, మంత్రాలయం) 8. ఎల్. ఫాతిమా బేగం (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, పి.ఆర్,సబ్-డివిజన్,కర్నూలు)కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందారని వారు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు దొంగే దొంగ అన్నట్లుంది

## టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె ఆదికృష్ణమ్మ



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: వైఎస్ఆర్పిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధ వారం మీడియా ప్రతినిధుల సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడాన్ని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు.గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కర్నూలు నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడని, వైసిపి ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క సామాజిక వర్గం వారికి కూడా న్యాయం చేకూర్చలేదని ముఖ్యంగా రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తంగా మార్చివేసి తన అన్యాయులకు దోచి పెట్టేందుకు ఎన్నో అక్రమ మార్గాలను చూపించాడని అలాంటి వ్యక్తి నేడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ రాష్ట్రంను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని ముసలి కన్నీరు కారుస్తున్న జగన్మోహన్ రెడ్డి తన ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు ప్రజలకు వివరిస్తే బాగుంటుందని ఆమె సూచన చేశారు.జగన్మోహన్ రెడ్డి అధికార మదంతో ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కక్ష సాధింపు చర్యలకే తన పూర్తి సమయాన్ని కేటాయించారని ఏ కారణం లేకుండా ఆనాడు అరెస్టుల పర్వం కొనసాగించారని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో చెత్త పై కూడా పన్ను వేసి ఆ సొమ్మును కూడా తన అనుయాయులకు చేరేలా కృషి చేశాడు తప్ప ప్రజలకు ఆయన చేసిన మేలు శూన్యమని గుర్తు చేశారు.గతంలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన మోసపూరితమైన మాటలను నమ్మిన రాష్ట్ర ప్రజలు 2019లో అధికారాన్ని కట్టబెడితే ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని అందువల్లనే జగన్మోహన్ రెడ్డి కి 2024సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కూటమి పార్టీలకు 164 స్థానాలను అప్ప చెప్పారని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తమ కక్ష తీర్చుకున్నారని అన్నారు.అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని కోల్పోయిన తర్వాత మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా ప్రవర్తిస్తున్నారని నిన్నటి వారి మాటలను బట్టి అర్థమవుతుందని, జగన్మోహన్ రెడ్డి గతంలో మాదిరిగానే ప్రస్తుతం కూడా ప్రజల మధ్యన చిచ్చు రేపేందుకు కుట్రలు చేస్తున్నారని తన కలబొల్లి మాటలను నమ్ముతారని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసి మరల ప్రజల మద్దతు పొందాలని ప్రయత్నిస్తున్నాడని ఒకసారి నమ్మి మోసపోయిన ఈ రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్ మాటలను నమ్మి మోసపోయే స్థితిలో లేరన్న విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకుంటే మంచిదని హెచ్చరిక చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా తెచ్చిన పాపాన పోలేదని ఆనాడు వారు కొనసాగించిన కల్తీ మద్యము వ్యాపారము, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువతను బానిసలను చేశాడని గుర్తు చేశారు. అయితే ఆనాడు జగన్మోహన్ రెడ్డి కొనసాగించినటువంటి అస్తవ్యస్త విధానాల నుంచి ఈ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తూ నేటి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొని రావడానికి , పారిశ్రామిక రంగానికి కావలసిన అన్ని సౌకర్యాలను వనకరుస్తూ రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. అదే వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు రాకపోవడమే కాక రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా వైసీపీ వారి అరాచకాలకు బెదిరిపోయి పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోయిన సంగతిని గుర్తు చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమము సమాన దృష్టితో ముందుకు నడిపిస్తున్నారని అలాగే గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చి ప్రజల మద్దతును చురగున్నారని ఇది జీర్ణించుకోలేని జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వము పైన చంద్రబాబు నాయుడు పైన తప్పుడు ప్రచారానికి పూనుకుంటున్నారనిను తనలాగా చంద్రబాబునాయుడు ఏ రోజు వరదాల చాటు రాజకీయం చేయలేదని అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి శ్రేయస్య ధ్యేయంగా పనిచేయుచున్నారని జగన్ చేసే ఆరోపణలను చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్లు జగన్ ధోరణి ఉందని తెలియజేశారు.

# 17 వ వార్డు లోని కాలనీవాసులకు మంచి నీటి ఎద్దటిని తీర్చండిలిసిపిఐ ధర్నా

కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 12: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 17వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో గురువారం జహరాపురంలోని 41 వ సచివాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినదన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి పూల సుబ్బయ్య నగర్ శాఖ కార్యదర్శి సి.కుమార్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి 17వ వార్డు ఇన్చార్జి సి.మహేష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు.







నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 17వ వార్డులోని పూల సుబ్బయ్య నగర్,ఎస్టీ నగర్, గిరి ప్రసాద్ నగర్ కాలనీలలో తీవ్రంగా మంచినీటి ఎద్దడి ఉండడంతో ఆ కాలనీలో ఉన్న బోర్లు చెడిపోవడంతో మున్సిపల్ వాటర్ సక్రమంగా రాకపోవడంతో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ఈరోజు 11 గంటలకు 41 వ సచివాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది తక్షణమే మంచినిటిని సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు కూడా ఆందోళన చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు పూల సుబ్బయ్య నగర్ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటిదాకా సిసి రోడ్లు గాని మురికి కాలవలు గాని లేకపోవడం చాలా దారుణమని అక్కడున్నటువంటి ప్రజలు మున్సిపల్ టాక్స్ కడుతున్నారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు అన్ని కూడా ఉన్నప్పటికీ మున్సిపాలిటీ టాక్స్ కడుతున్నప్పటికీ రోడ్లు వేయడానికి కానీ మురికి కాలువలను నిర్మించడానికి కానీ ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదు కావున తక్షణమే రోడ్లు కాలువలు ఏర్పాటు చేయాలని ఆ కాలనీలో చెడిపోయినటువంటి బోరును తక్షణమే రిపేర్ చేయించి నీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని అక్కడ నివసిస్తున్న కాలనీ ప్రజలకు ప్రతి ఇంటికి పట్ట ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎస్టీ నగర్ లో బోర్ వేసి ట్యాంకు నిర్మాణం చేశారు మున్సిపల్ అధికారులు కానీ ఈమధ్య ఆ బోరు చెడిపోయిశీది దాదాపు 15 రోజులు అవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తెలియజేసినప్పటికీ ఇప్పటిదాకా సమస్య పరిష్కారం కాలేదు ఎస్టీ నగర్ లో మురికి కాలువలు క్లీనింగ్ చేయడం గాని దోమల పొగ వదలడం గాని చేయడం లేదు తక్షణమే ఈ సమస్యల పైన దృష్టి పెట్టాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగినదన్నారు.గిరి ప్రసాద్ నగర్ లో ఏర్పడిన మంచినీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ధర్నా అనంతరం 41 వ సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది.ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎం బీసన్న గిరి ప్రసాద్ నగర్ శాఖ సహాయ కార్యదర్శి సి అశోక్, ఎస్ జి నగర్ శాఖ కార్యదర్శి మహేష్ ,సహాయ కార్యదర్శి చంద్ర, కృష్ణ, బాబయ్య, జయరాముడు,శేఖర్, నాగరాజు, కాలనీ ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల 14న ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 'జాతీయ లోక్ అదాలత్'

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి

కర్నూలు, మహి న్యూస్, మార్చి 12:- ఈ నెల 14న ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 'జాతీయ లోక్ అదాలత్' నిర్వహించబడుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బుధవారం స్థానిక కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు ఈ నెల 14వ తేది నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ అంశం పై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యూ ఢిల్లీ) మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (అమరావతి) వారి ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి జి.కబర్థి గారి సూచనల ప్రకారం, ఈ నెల 14వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని కోర్టులలో ఈ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. కేసులను త్వరగా పరిష్కరించి, ప్రజలు సంతోషంగా ఇంటికి వెళ్లేలా చూడాలనే ఉద్దేశంతో మొత్తం 17 బెంచ్లను ఏర్పాటు చేశామన్నారు. చిన్నపాటి గొడవలు, రాజీ పడదగ్గ (జశీఎజూశీబఅఋఎశ్రీవ) అన్ని క్రిమినల్ కేసులు, వైవాహిక వివాదాలు, ఇన్సూరెన్స్, బ్యాంక్ కేసులు, భార్యాభర్తల గొడవలు, మెయింటెనెన్స్ మరియు ఆస్తి పంపకాల (ఘఖతీఙఙశీఅ ఒబఙం) వంటి కేసులు, ఆస్తి తగాదాల వంటి ఏళ్ల తరబడి సాగే కేసులను సీనియర్ జడ్జిలు మరియు అడ్వకేట్ల సమక్షంలో చర్చించుకుని, సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా న్యాయం చాలా త్వరగా దొరుకుతుందన్నారు. కోర్టు ఖర్చులు మరియు ఇతర వ్యయాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. సాధారణంగా మనం ఏదైనా ఒక కేసును తీసుకుంటే, ఇరు పార్టీలలో ఒకరు మాత్రమే గెలుస్తారు. ఓడిపోయిన పార్టీ మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని, కానీ లోక్ అదాలత్‌లో అలాంటి అవకాశం ఉండదన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దీనివల్ల మన తరమే కాకుండా, రాబోయే తరాల వారు కూడా ఆస్తిని లేదా ఇతర అంశాలను ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా అనుభవించవచ్చన్నారు. అందుకే, వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ అనేది ఒక ఉత్తమ మార్గం అన్నారు. కాబట్టి, కక్షిదారులందరూ ఈ నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

